క్లుప్తంగా

రాంచంద్రం మృతి పార్టీకి తీరని లోటు

జెడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ రోజా

చిన్నకోడూరు(సిద్దిపేట): డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నేత రామచంద్రం మృతి పార్టీకి తీరని లోటని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ రోజా అన్నారు. సోమవారం మండల పరిధిలోని మైలారంలో నిర్వహించిన రామచంద్రం సంతాప సభలో ఆమె మాట్లాడారు. రామచంద్రం సర్పంచ్‌గా, ఎంపీపీగా, జెడ్పీటీసీగా ఎన్నో పదవులు పొంది, పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేశారని గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నేతలు సత్యనారాయణరెడ్డి, భూంరెడ్డి, పాపయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు కీలకం

మండల విద్యాధికారి సత్తయ్య



మాట్లాడుతున్న ఎంఈఓ సత్తయ్య

కొండపాక(గజ్వేల్): విద్యార్థులు ప్రతిభను నిరూపించుకునేందుకు అసలైన సమయమని మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో కుకునూరుపల్లి హైస్కూల్లో సోమవారం తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరువయ్యేందుకు 10వ తరగతి పరీక్షలు కీలకమన్నారు. పాఠ్యాంశాలు అర్థం కానప్పుడు ఒకటికి రెండుసార్లు అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణతలో మండలం ముందంజలో ఉండేలా చూసుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

డీబీఎఫ్ నాయకుల డిమాండ్



గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీబీఎఫ్ నాయకులు

గజ్వేల్‌రూరల్: ప్రజా ఉద్యమాలకు వెన్నుముకగా నిలిచిన గద్దర్‌ను అవమానపరిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డీబీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు మాట్లాడుతూ అణగారిన బతుకుల బాగుకోసం ఉద్యమించిన వ్యక్తి గద్దర్ అని, ఆ మహనీయుడిని కించపరిచే విధంగా బండి సంజయ్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలన్నారు. సమావేశంలో డీబీఎఫ్ నాయకులు నవీన్, కనకయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన పీఏసీఎస్ ఛైర్మన్ కృష్ణాగౌడ్ తదితరులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని చిట్యాల, దానంపల్లి గ్రామాల్లో ఎస్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి చేపడుతున్న సీసీరోడ్డు పనులు సోమవారం పీఏసీఎస్ చైర్మన్ కృష్ణాగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌కృష్ణన్, జనగామ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



విద్యార్థుల నృత్య ప్రదర్శన

కొండపాక(గజ్వేల్): దుద్దెడలోని స్వయంభు శంభు దేవాలయ బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను అర్ధరాత్రి వరకు కొనసాగింది. అర్చకుల ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాల క్రతువును ముగించారు. మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

పగలే వెలుగుతున్న వీధి దీపాలు

- వందలాది యూనిట్ల కరెంట్ వృథా
- నెలకు రూ. 9.20లక్ష విద్యుత్ బిల్లులు
- బిల్లుల మోతతో పంచాయతీల బెంబేలు



అక్కన్నపేటలో పగలే వెలుగుతున్న వీధి లైట్

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలంలో పగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతోంది. మండలంలో మొత్తం 37గ్రామాలుండగా.. సగానికి పైగా గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతున్నది. ఫలితంగా విద్యుత్ శాఖ, గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రిపూట ఆన్ చేసి, ఉదయం ఆఫ్ చేయాలి. కానీ మండలంలోని ఏ ఒక్క గ్రామాల్లో అలా జరగడం లేదు. దీంతో పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి విద్యుత్ స్తంభాలకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
అక్కన్నపేట రూ.1లక్ష, కట్కూర్ రూ.1.10లక్షలు, అంతక్కపేట రూ.50వేలు, మల్లంపల్లి రూ.30వేలు, గండిపల్లి రూ.50వేలు ఇలా తదితర గ్రామాలకు ప్రతి నెలవారీ విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న 37 గ్రామాలకు గాను వీధి దీపాలు, మంచినీటి సరఫరా బావులకు మొత్తం కలుపుకొని సుమారుగా రూ. 9.20లక్ష విద్యుత్ బిల్లులు ప్రతి నెలవారీ వస్తున్నాయి.

స్విచ్‌లు ఏర్పాటు చేశాం

మండలంలోని చాలా గ్రామాల్లో వీధిలైట్లకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేశాం. 90శాతం గ్రామాల్లో పని చేస్తున్నాయి. విద్యుత్ స్తంభాలకు ప్రత్యేక లైన్ (థర్డ్ లైన్) లేకపోవడంతో నిరంతరం వెలుగుతున్నాయి. స్తంభాలకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరుతున్నాం.



– మోహన్‌నాయక్, ఎంపీఓ

దరఖాస్తులు చేసుకోవాలి

గ్రామంలో ఎన్ని వీధి దీపాలు ఏర్పాటు చేస్తే అన్నింటికి లెక్క వేసి చెబుతాం. అప్పుడు పంచాయతీ కార్యాలయం ద్వారా డబ్బులు చెల్లిస్తే తాము ప్రత్యేక లైన్ (థర్డ్ లైన్) ఏర్పాటు చేస్తాం.

– హరీశ్‌రెడ్డి, విద్యుత్ శాఖ, ఏఈ

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదం



ఎల్ఈడీ ద్వారా అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఆసిఫ్

నంగునూరు(సిద్దిపేట): వాహనదారులు, బాటసారులు రోడ్డు నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రాజగోపాల్‌పేట ఎస్ఐ ఆసిఫ్ అన్నారు. సోమవారం అక్కేనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు నిబంధనలు, ప్రమాదాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడుపొద్దని, నియమ నిబంధనలు పాటించాలన్నారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పలు ప్రాంతాలలో వారం క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం తాగి వాహనం నడుపుతున్న 16మందిని పట్టుకున్నామని తెలిపారు. వారిని కోర్టులో సోమవారం హాజరుపర్చగా విచారణ జరిపిన న్యాయమూర్తి.. వారికి రూ.27వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు

టూటౌన్ సీఐ ఉపేందర్



తనిఖీలు చేస్తున్న టూటౌన్ సీఐ ఉపేందర్, తదితరులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కావొద్దని టూటౌన్ సీఐ ఉపేందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూం కాలనీ, గుండ్ల చెరువు కాలనీలలో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కొటిక్స్ డాగ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు కలిగి ఉన్నా.. లేదా వాటిని విక్రయించినా వెంటనే డయల్ 100, తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908, సిద్దిపేట టూటౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

ముర్షద్‌గడ్డ ఉర్సుకు ఏర్పాట్లు పూర్తి

రేపటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఖాజా మహమ్మద్ హకీం తదితరులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని ముర్షద్ గడ్డ దర్గా ఉర్సు ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు ఖాజా మహమ్మద్ హకీం షరీఫ్ చిస్తీ తెలిపారు. సోమవారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా ఈ దర్గా విరాజిల్లుతుందని చెప్పారు. ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారన్నారు. ఈ నెల 29న సమాధి పవిత్ర స్నానం, గంధారాదరణ, ఖవ్వాలి, 30న దీపాలంకరణోత్సవం, 31న పవిత్ర ఖురాన్ పఠనం, వేదాంత హారతి కార్యక్రమాలు ఉంటాయని ఆయన వివరించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు హాజరుకానున్నట్లు చెప్పారు. సమావేశంలో జానశీన్, సాబేర్, షరీఫ్ ట్రస్టు సభ్యులు ఖాజా ఫైజుద్దీన్, అఫ్జలుద్దీన్, ప్రభు నాయబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కొండపాక(గజ్వేల్): సేవా దృక్పథంతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని పీఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో దివంగత మాజీ సర్పంచ్ యాదంరావు, మాజీ ఎంపీటీసీ మల్లవ్వల జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు చేసి మందులు, అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు మాధవి, నగేశ్, సిబ్బంది కల్యాణ్, సాయితేజ, నాయకులు తిరుపతి, నరేందర్‌రావు, మహేశ్, మేర్గు ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటాలి



మాట్లాడుతున్న డాక్టర్ నరేష్‌బాబు

గజ్వేల్‌రూరల్: యువత క్రీడల్లో రాణించి తమలోని ప్రతిభను చాటాలని సామాజిక సామరస్యతా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్‌బాబు పేర్కొన్నారు. ఏబీవీపీ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేష్‌బాబు మాట్లాడుతూ, డ్రగ్స్ లేని సమాజం కోసం ఏబీవీపీ 'ఖోడో మొబైల్.. చలో మైదాన్'నినాదంతో క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆదిత్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, మహిళా కన్వీనర్ లలిత, అఖిల, క్రీడోత్సవ్ కన్వీనర్ కలాల్యాణ్, కోకన్వీనర్ గురు, సభ్యులు నవీన్, ఆదిత్య పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు !

వైకుంఠధామంలో వసతులు కరువు



మెట్‌పల్లిలో నిరుపయోగంగా ఉన్న వైకుంఠధామం

చిన్నకోడూరు(సిద్దిపేట): చనిపోయినవారి అంతిమ సంస్కారం గౌరవంగా జరగాలని ప్రభుత్వం లక్షలు వెచ్చించి ప్రతి గ్రామంలో అన్ని వసతులతో వైకుంఠధామాలు నిర్మించారు. కొన్ని గ్రామాల్లో గ్రామానికి దూరంగా ఉండటంతో దహన సంస్కారాలు చేయలేక నిరుపయోగంగా మారాయి. మండల పరిధిలోని మెట్‌పల్లిలో రూ.14 లక్షలు వెచ్చించి వైకుంఠధామం నిర్మించారు. నాలుగేళ్లు అవుతున్నా ప్రారంభానికి నోచుకోలేదు. అలాగే వైకుంఠధామంలో స్నానాల గదులు, మరుగు దొడ్ల నిర్మాణం అసంపూర్తిగానే నిలిచిపోయింది. అధికారులు స్పందించి వైకుంఠధామంలో పూర్తి సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

గజ్వేల్‌కు చేరుకున్న ముదిరాజ్ బస్సుయాత్ర



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

గజ్వేల్‌రూరల్: ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్ర సోమవారం గజ్వేల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం గజ్వేల్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చకపోవడం వల్ల ఆర్థిక, సామాజిక, రాజకీయ వెనుకబాటుకు గురవుతున్నట్లు తెలిపారు. తమ హక్కుల సాధన కోసం డాక్టర్ శివ ముదిరాజ్ నేతృత్వంలో బయలుదేరిన బస్సుయాత్ర 10వ రోజుకు చేరుకుందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్, సురేష్, రమేష్, నరేష్, నాగుముదిరాజ్, దేవేందర్, ఏగొండ, స్వామి, రాజు, ప్రశాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పుల్లూరు జాతర పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేటరూరల్: శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి బండజాతర బండజాతర పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు రంగాచార్యులు, చైర్మన్ కనకయ్య మాట్లాడుతూ జాతర ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు జరగనుందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు, అర్చకులు రామకృష్ణచార్యులు, కాంగ్రెస్ మండల నాయకులు రాములు, ఓబీసీ మండల అధ్యక్షుడు వెంకట్, అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

జాతరకు రండి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పుల్లూరు బండ జాతరకు రావాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణకు ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఈ మేరకు సోమవారం ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో డీసీసీ మహిళా అధ్యక్షులు లక్ష్మి, పుల్లూరు దేవస్థాన కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్, పూజారి రంగాచార్యులు, కమిటీ సభ్యులు పెండ్యాల దేవిరెడ్డి, యాదయ్య, రవి, రాములు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సేవలు అందిస్తా



పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే పల్లా, కమిషనర్

జనగామ ఎమ్మెల్యే పల్లా

చేర్యాల(సిద్దిపేట):రాజకీయాల్లో వచ్చే పదవులకు విరమణ ఉండదని, అలాగని పదవులు శాశ్వతం కాదని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవలు అందిస్తున్నంత వరకు పదవులవే వస్తాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పాలకవర్గ వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో చేర్యాల పట్టణ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఎంతో కృషి చేశారన్నారు. తమకు సహరించిన పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాలకవర్గం సభ్యులందరికీ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి సన్మానించారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



గజ్వేల్‌లో ఆర్డీఓకు వినతి పత్రం అందజేత



నంగునూరు నెంటూరు స్కూల్ వద్ద నేతల నిరసన

ఉపాధ్యాయ, ఉద్యోగులకు యునైటెడ్ పెన్షన్ స్కీమ్ వర్తింపజేసే ఆలోచన విరమించుకొని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీ యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు సోమవారం ఆయా తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

సిద్దిపేటరూరల్/గజ్వేల్/మర్కూక్(గజ్వేల్)/మిరుదొడ్డి/తొగుట(దుబ్బాక)/నంగునూరు(సిద్దిపేట)/వర్గల్/కొండపాక(గజ్వేల్):



సిద్దిపేట రూరల్ : వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు



వర్గల్(గజ్వేల్) : తహసీల్దార్‌కు వినతిపత్రం



మిరుదొడ్డి(దుబ్బాక): తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

డాక్యుమెంటు పోయినది

నేను, పబ్బతి పుష్ప భర్త ఎల్లారెడ్డి, నివాసం: ఇం.నం.7-1, ఎన్సాన్‌పల్లి గ్రామం, సిద్దిపేట (అర్బన్) మండలం, జిల్లా సిద్దిపేట తెలియజేయునది ఏమనగా నేను 05-01-2025న సిద్దిపేట నుండి ఎన్సాన్‌పల్లి గ్రామంకు వెళ్ళుచుండగా నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు నం.4606/1987 గలది పోయినది. కావునా దొరికినవారు సంప్రదించగలరు. సెల్: 9848262243

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE, GAJWEL
O.S.No. 275 OF 2024

BETWEEN;
1. Masti @ Darshanam Swamy S/o Pedda Narsaiah, Age: 71 yrs
2. Masti @ Darshanam Buchamma W/o Late Bixapathi, Age: 46 yrs, Occ: Agri
3. Masti @ Darshanam Yellamma W/o Late Narsaiah, Age: 59 yrs, Occ: Coolie
All are R/o Bhilampur V, Mulugu M, Siddipet Dist. ....plaintiffs

AND

1. The Thahasildar, Mulugu mandal, Siddipet dist.
2. TO whom so ever concern. ....defendants

NOTICE

The plaintiff are filed above suit for declaration of legal heir suit against the defendants before the hon'ble prl junior civil judge at Gajwel. The said case is posted to 13-2-2025 for who ever objection.If anybody objection attend the before the said court on above said date at 10-30 a.m..Otherwise matter will be decided on merits by the court.

A. HARIKRISHNA,
G. NAGIREDDY
Advocates
Gajwel, Dist: Siddipet.
Ph: 9290600006, 7013359323

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక



అనిల్ కుమార్‌తో ప్రిన్సిపాల్

దౌల్తాబాద్ (దుబ్బాక) : మండలంలోని ఆదర్శ కళాశాలకు చెందిన విద్యార్థి కె.అనిల్ కుమార్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–19 జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు దౌల్తాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్ తెలిపారు. రేపటి నుంచి జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో తెలంగాణ హాకీ జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. కాగా, అనిల్‌కు అభినందనలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చర్ల అంకిరెడ్డిపల్లిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

◆ **పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి**

మర్కూక్(గజ్వేల్): పాత పెన్షన్ విదానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని పీఆర్టీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మధ్యాహ్న భోజన విరామం సమయంలో తహసీల్దార్ ఆరిఫాకు సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు భద్రత లేని యూపీఎస్, ఓపీఎస్ స్కీమ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు కూచిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నర్సింలు, షాబుద్దీన్, రజిత, సరితాదేవి, పాల్గొన్నారు.

◆ **జాతర మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి**

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి శివారులోని కూడవెల్లి వాగు ఒడ్డున బుధవారం జరిగే జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సీతారామాంజనేయ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు దుర్గారెడ్డి తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి జాతర ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రాజగోపాలాచారి, పార్థసారధి, అంజిరెడ్డి, గొల్ల రాములు, నారాయణ, నాగరాజు, మల్లేశం, ఎల్లయ్య, మంకయ్య, పర్శరాములు, అంజయ్య, మల్లయ్య, రవి, బాలమల్లు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **తహసీల్దార్‌కు వినతి**

నంగునూరు(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న యూపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సోమవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ సరితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు పార్థసారథి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూపీఎస్ విధానాన్ని అమలు చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో రామస్వామి, రవి, కన్యాలాల్, నరేశ్, శ్రీరాములు, కిషన్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **మల్లన్న నిత్యాన్నదానానికి విరాళం**

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో కొనసాగుతున్న శాశ్వత నిత్యాన్నదానానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు కల్లం మహేందర్ రెడ్డి, పూజిత దంపతులు రూ1,00,116లు సోమవారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో బి.శ్రీనివాస్, ప్రధానార్చకులు మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

◆ **పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామంచ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన నర్సింగరావు ఆర్థిక సాయంతో ఈ క్యాలెండర్‌ను ముద్రించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భారతమ్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పల్లె రాజు పాల్గొన్నారు.

◆ **రోడ్డు నిబంధనలు పాటించాలి**

మర్కూక్(గజ్వేల్): వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తప్పని సరి పాటించాలని ఎస్ఐ దామోదర్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మర్కూక్ మండల కేంద్రంలో యువకులకు, వాహనదారులకు ఎస్ఐ దామోదర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుంగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ **మహాధర్నాను విజయవంతం చేయాలి**

కొమురవెల్లి(సిద్దిపేట): చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ ఈనెల 30న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని మండల రెవెన్యూ జేఏసీ నాయకులు పచ్చిమడ్ల స్వామి అన్నారు. సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కిషన్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కిష్టయ్య, బాలకిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ **మల్లికార్జునస్వామికి అన్నాభిషేకం**

కొండపాక(గజ్వేల్): కొండపాక మండలంలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మాస శివరాత్రి సోమవారం పురస్కరించుకొని మల్లికార్జున స్వామికి అన్నాభిషేకాన్ని నిర్వహించారు. అంతకు ముందు క్షేత్రం నిర్వాహకుడు హరినాథ శర్మ ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామికి జలాభిషేకాన్ని నిర్వహించి విజయ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.